సూర్య
నేటి దినపత్రిక
18వ సంవత్సరం
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
బుధవారం,19 మార్చి 2025 8 పేజీలు

# ఎమ్మెల్సీ సోము వీర్రాజుకి శుభాకాంక్షలు తెలిపిన గారపాటి చౌదరి



**విజయవాడ/ఏలూరు,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర శాసన మండలి ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి తరపున ఏకగ్రీవంగా ఎన్నికైన బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు సోమువీర్రాజును విజయవాడ లోని ఆయన నివాసంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి మంగళ వారం కలిసి సోము వీర్రాజుకు పూలబొకే ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. క్రమ శిక్షణ, నిబద్ధతతో నమ్మిన సిద్ధాంతం కోసం దశాబ్దాల పాటు జాతీయ వాద ఆలోచనలతో రాష్ట్రంలో భారతీయ జనతాపార్టీ అభివృద్ధికి సోము వీర్రాజు చేసిన సేవలకు గుర్తింపుగా ఆయనకు రెండోసారి ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం జరిగిందని భావిస్తున్నానని గారపాటి చౌదరి అన్నారు.

## అసంపూర్తిగా ఉన్న గృహ నిర్మాణాల కోసం

# అదనపు ఆర్ధిక సహాయం

**వట్లూరులోని హౌసింగ్ కాలనీని సందర్శించిన జిల్లా కలెక్టర్**

**ఎస్సీలు, బీసీలకు రూ.50 వేలు ,ఎస్టీలకు రూ.75 వేలు, పివిటిజిలకు రూ.1లక్ష**





**పెదపాడు,మేజర్‌న్యూస్ :** పెదపాడు మండలం వట్లూరులోని హౌసింగ్ కాలనీని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా హౌసింగ్ కాలనీలో జరుగుతున్న గృహ నిర్మాణాలను ఆశాఖ అధికారులతో కలిసి పరిశీలించారు.అనంతరంలబ్ధిదారులతో మాట్లాడుతూ గృహనిర్మాణం పూర్తికి యూనిట్ విలువ రూ.1.80 లక్షలకు అదనంగా ఎస్సీ, బీసీల గృహనిర్మాణానికి అధనంగా రూ.50వేలు,ఎస్టీల గృహ నిర్మాణానికి రూ.75వేలు,పివిటిజి(ఆదివాసి గిరిజనులకు) లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అదనంగా అందిస్తోందని తెలిపారు. అయితే వీటి నిర్మాణాలను ఏప్రిల్ 2025 లోగా నిర్మాణాలు పూర్తి చేసుకోవాలన్నారు.నిర్మాణం పూర్తి చేసుకొనే దశల వారీగా అదనపు మొత్తాన్ని లబ్ధిదారులఖాతాకునేరుగా జమ చేస్తారన్నారు .ఈఅవకాశాన్ని బి.సి.,ఎస్సీ,ఎస్టీ లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని గృహ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు. పీఎంఏవై 1.0లో ఇల్లు మంజూరై. ఇంకనూ వివిధ దశలలో నిర్మాణంలో ఉన్న బీసీ,ఎస్సీ,ఎస్టీలకు యూనిట్ విలువకు అదనంగా ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వంసంకల్పించిందన్నారు.జిల్లాలోదాదాపు 49,436 వేల మంది బీసీ,ఎస్సీ,ఎస్టీల గృహాలు వివిధ దశలలో నిర్మాణాలు అసంపూర్తిగా ఉన్నాయన్నారు.

- తరువాయి 2లో..



## మన మిత్ర వాట్సాప్ సేవలను

# సద్వినియోగం చేసుకోవాలి..

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

**భీమవరం,మేజర్‌న్యూస్:**రాష్ట్రప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన మనమిత్ర వాట్సాప్ పౌర సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.రాష్ట్ర ప్రజలకు వివిధ సర్వీసులను వారి ఇంటి వద్దనే వాట్సప్ ద్వారా అందజేసేందుకు ప్రభుత్వం సంకల్పించిందన్నారు.దీనిలో భాగంగా మనమిత్ర వాట్సాప్ నెంబర్ 95523-00009తో తొలి విడతలో 161సేవలను అందుబాటులోనికి తీసుకురావడం జరిగిందని తెలిపారు. తదుపరి దశలో 360 సేవలకు విస్తరించే దిశగా

- తరువాయి 2లో..

## కుక్కునూరు - భద్రాచలం

# ప్రధాన రహదారికి మోక్షం

**రూ.34.50 కోట్లతో 37 కిలో మీటర్లు బీటీ రోడ్డుగా రూపాంతరం..**

**ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కృషి ఫలితం ..**

**కుక్కునూరు,మేజర్‌న్యూస్:** ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కృషి ఫలించడంతో కుక్కునూరు-భద్రాచలం ప్రధాన రహదారికి మోక్షం కలిగింది. తెలంగాణ - ఆంధ్ర సరిహద్దు వేలేరు నుంచి లంకాలపల్లి వరకు 37 కిలోమీటర్ల పొడవునా ప్రధాన రహదారి రాళ్లు లేచి మోకాళ్ళ లోతు గుంతలుపడి ప్రజలకు ఐదేళ్లపాటు ప్రత్యక్ష నరకం చూపించింది. వాహన చోదకులు గుంతల వల్ల తరచూ ప్రమాదాల బారిన పడ్డారు. కొందరైతే ఈ మార్గంలో రాకపోకలు సాగించడానికి భయపడి రద్దు చేసుకున్న సందర్భాలు ఉన్నాయి.ఈనేపథ్యంలో సమస్య పరిష్కారానికి రహదారిని అభివృద్ధి చేసేందుకు

- తరువాయి 2లో..



## వట్లూరు యంపిపి పాఠశాలను

# ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





**పాఠశాలలో చదువులు,**
**వసతులు నిశితంగా పరిశీలన**
**హెడ్మాస్టర్,ఎంఈఓను మందలించిన కలెక్టర్**

**పెదపాడు,మేజర్‌న్యూస్ :** పెదపాడు మండలం వట్లూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మంగళవారం జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆకస్మిక తనిఖీ చేశారు. అక్కడి పిల్లలతో కలెక్టర్ మమేకమై వారి విద్యాభోదనపై ఆరాతీశారు.పిల్లలతో కలిసి కూర్చొని వారి పాఠ్య పుస్తకాలను పరిశీలించి అందులోనిఅంశాలను,బాలబాలికలతో చదివించారు. ఈసందర్భంగా వారు చెప్పిన సమాధానాలకు కలెక్టర్ ముచ్చట పడుతూ పిల్లలను అభినందించారు. అకడమికల్‌గా బెస్ట్ స్కూల్‌గా

- తరువాయి 2లో..

# విద్యుత్ మీటర్ రీడర్స్ సమస్యలు పరిష్కరించాలి

### ఏఐటీయూసీ నాయకులు కుంచె వసంతరావు



జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్:విద్యుత్ మీటర్ రీడర్స్ సమస్యలు పరిష్కరించాలని ఏపీ విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా మంగళవారం జంగారెడ్డిగూడెం విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఏఐటియుసి మండల కార్యదర్శి కుంచె వసంతరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం ఉన్న విద్యుత్ మీటర్లను మార్చి స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయడం వలన ఇప్పటివరకు పనిచేసిన విద్యుత్ మీటర్ రీడర్స్ పరిస్థితి అగమ్య గోచరముగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే వృత్తిని నమ్ముకొని చాలా కాలం నుండి మీటర్ రీడర్స్ జీవిస్తున్నారని, ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయడం వల్ల ఉద్యోగాలు కోల్పోయి జీవనోపాధికి దూరమవుతున్నారని ఆయన అన్నారు.ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కంకిపాటి బుచ్చిబాబు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యుత్ మీటర్ రిడర్స్ సమస్యలు పై ఏఐటీయూసీ రాష్ట్ర నాయకత్వం ఇప్పటికే గత ప్రభుత్వం దృష్టికి పలుమార్లు తీసుకువెళ్ళినప్పటికి ప్రభుత్వం పట్టించుకోలేదని మీటర్ రిడర్స్ సమస్యలపై కాలయాపన చేస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరించడం జరిగిందని ,ప్రస్తుత కూటమి ప్రభుత్వం మీటర్ రీడర్స్ సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటి వరకు సమస్య పరిష్కారం కాలేదని ఆయన అన్నారు. మీటర్ రీడర్స్ ప్రత్యామ్నాయ ఉద్యోగాల విషయం పై రాష్ట్ర యూనియన్ ఏఐటీయూసీ నాయకులు ఆధ్వర్యంలో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని, గత కొన్నేళ్లుగా విద్యుత్ మీటర్ రీడర్స్ గా పనిచేస్తూ ఆయా టెక్నికల్ మరియు డిగ్రీ అర్హత కలిగిన వారిని ఆయా సెక్షన్ ఆఫీస్, డివిజన్ ఆఫీస్, ఎస్ ఇ ఆఫీస్ లో ఉద్యోగ అవకాశం కల్పించాలని వీరికి ప్రత్యామ్నాయంగా విద్యుత్ సంస్థ లో ఉద్యోగం కల్పించాలని ఆయన డిమాండ్ చేసారు . ఈ మీటర్ రీడర్స్ విధానం లో చాలి చాలని జీతాలు, ఉద్యోగ భద్రత లేకపోవడం, మినిమమ్ వేతనాలు లేకపోవడంవలన కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, ప్రభుత్వం ఇప్పటికైనా మీటర్ రీడర్స్ నెలకి 35,000 రూపాయలు ఇచ్చే విధంగా న్యాయంచేయాలనీ అలా జరగని పక్షంలో రాబోయే రోజుల్లో ఏఐటీయూసీ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు తీవ్రతరం చేస్తామని ఆయన తెలిపారు. ఏఐటీయూసీ జిల్లా సహాయక కార్యదర్శి కూనపాముల విష్ణు మాట్లాడుతూ మీటర్ రిడర్స్‌కి ప్రభుత్వమే నేరుగా జీతాలు చెల్లించాలని, పిఎఫ్ ఈఎస్ఐ సదుపాయం కల్పించి నెల నెలా వేతనాలు చెల్లించాలని, మధ్యవర్తి ఏజెన్సీ వ్యవస్థ లేకుండా ప్రభుత్వమే అపకాస్ అవుట్ సోర్సింగ్ వ్యవస్థలో కలపాలని కోరారు ఈకార్యక్రమంలో మీటర్ రిడర్స్ జిల్లా కోశాధికారి కె.మల్లేశ్వరరావు,డివిజన్ అధ్యక్షులు ఎం.నాగేశ్వరావు, కార్యదర్శి కె.శ్రీనివాసరావు,ఎం.విధర్మరాజు,డివిజన్ పరిధిలో ఉన్న జంగారెడ్డిగూడెం, కొయ్యలగూడెం,చింతలపూడి,జీలుగుమిల్లి, కామవరపు కోట సబ్ డివిజన్ విద్యుత్ మీటర్ రీడర్స్ తదితరులు పాల్గొన్నారు.

# హేలాపురి న్యూస్ దినపత్రిక విజయ్ గుండెపోటుతో మృతి



ఏలూరు,మేజర్‌న్యూస్ : ప్రముఖ తెలుగు దిన పత్రిక హేలాపురి న్యూస్అధినేత, దివంగత బి.ఎం.ఆనంద్, విజయ కుమారి దంపతుల కుమారుడు కుమారుడు బోడా విజయ్‌కుమార్ గుండెపోటుతో మంగళవారం వేకువ జామున 2:30 గంటలకుకన్నుమూసారు.ఆయనకు ఇద్దరు సంతానం.భార్య,అబ్బాయి, అమ్మాయి ఉన్నారు. తెల్లవారు జామున గుండెపోటు రావడంతో విజయ్ తుది శ్వాస విడిచారని తల్లి విజయ కుమారి, కుటుంబ సభ్యులు తెలిపారు. విజయ్ మృతి పట్ల పలువురు జర్నలిస్టులు, జర్నలిస్ట్ సంఘాల నాయకులు, నగర ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఆంజనేయులు,రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.నవీన రాజ్, రాష్ట్ర కార్యదర్శి కెవస్ శంకర్రావు, ఎపిడబ్ల్యు జెఎఫ్ ఏలూరు జిల్లా అధ్యక్షులు ఎన్‌డి జబీర్, కార్యదర్శిహరీష్, జిల్లా ఉపాధ్యక్షులు కే. సోమశేఖర్,యర్రా జయదాస్, రాష్ట్ర కమిటీ కార్యవర్గ సభ్యులు, సీనియర్ జర్నలిస్ట్ కె.బాలశౌరి, ఏలూరు నియోజవర్గ అధ్యక్షులు జయరాం, చింతలపూడి నియోజకవర్గ అధ్యక్షులుకేచిన్నారావు, దెందులూరు నియోజకవర్గం అధ్యక్ష కార్యదర్శులు, ఎస్ రుషిరావు, టి వెంకట్రావు, దండే దొరబాబు తదితర కమిటీసభ్యులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. విజయ్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కాగా ఆయన అంత్యక్రియలు బుధవారం ఉదయం 9గంటలకు జరుగుతా యని,అంతిమయాత్ర స్థానిక కంద్రికగూడెంనుండిప్రారంభం అవుతుందనికుటుంబ సభ్యులు తెలిపారు.

## మన మిత్ర వాట్సాప్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి..

మొదటిపేజీ తరువాయి

చర్యలు చేపట్టడం జరిగిందని అన్నారు. ప్రధానంగా విద్యా సేవలలో ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం, ఎస్ఎస్సి పబ్లిక్ పరీక్షలు హాల్ టికెట్స్,ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు హాల్ టికెట్స్ డౌన్లోడ్, దేవాలయ బుకింగ్ సేవలలో దేవాలయాల్లో దర్శనాలు, గదులు బుకింగ్‌తో పాటు దానాలకు సంబంధించిన సేవలు, ఫిర్యాదుల పరిష్కారణ సేవలలో ఫిర్యాదు స్థితి, ఫిర్యాదు అభిప్రాయం వివరాలు తెలుసుకునే అవకాశం, ఏపీఎస్ఆర్టీసీ సేవలలో బస్సు టికెట్స్ బుకింగ్ చేయడం, రద్దు చేయడం, ఎనర్జీ సేవలలో కరెంట్ బిల్లు చెల్లింపు, కొత్త కనెక్షన్ సర్వీసులు చేయుటకు, పురపాలక సేవలలో ట్రేడ్ లైసెన్స్‌ల జారీ, ఆస్తి పన్ను, కుళాయి చార్జీలు, తదితర పురపాలక సేవలు, రెవెన్యూ సేవలలో నీటి పన్ను, వ్యవసాయ ఆదాయ ధ్రువీకరణ పత్రం, కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం, ఓ బి సి ధ్రువీకరణ పత్రం, ఆర్థికంగా బలహీన వర్గ ధ్రువీకరణ పత్రం, ఆదాయము లేని ధ్రువీకరణ పత్రం, టైటిల్ డీడ్, పాస్ బుక్ ముద్రణ, టైటిల్ డిడ్ కమ్ పాసుబుక్ ధ్రువీకరణ పత్రము, వివాహ ధ్రువీకరణ పత్రము, ఆర్ ఓ ఆర్ వన్ బి, ఆదాయ ధ్రువీకరణ పత్రము మళ్లీ జారీ, ఇంటిగ్రేటెడ్ ధృవీకరణ పత్రం మళ్లీ జారీ, కంప్యూటరైజ్డ్ అడంగల్ పొందే అవకాశం, ఆరోగ్య సేవలలో ఎన్టీఆర్ వైద్య సేవా కార్డు అప్డేట్, పోలీస్ శాఖ సేవలలోమిస్సింగ్ డాక్యుమెంట్లు, ఫిర్యాదులు సేవలు, తదితర సేవలను ఈ వాట్సప్ నెంబర్ ద్వారా పొందవచ్చునని తెలిపారు.గోడ పత్రికలను జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోను,బహిరంగ ప్రదేశాల్లోనూ ప్రదర్శించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వాట్సాప్ ద్వారా అందించే ప్రభుత్వ సేవలపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ప్రజలు వాట్సాప్ గవర్నెన్స్ పై అవగాహన చేసుకుంటే సమయము, డబ్బు కూడా ఆదా అవ్వడమే కాకుండా, సులభంగా ఇంటి వద్దే నుండే చరవాణి ద్వారా సేవలు పొందవచ్చునని జిల్లా కలెక్టర్ అన్నారు.

# విద్యార్థులు ఎక్కడి నుంచైనా ఈ పుస్తకాలు చదువుకోవచ్చు



తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్: విద్యార్థులు ఎక్కడినుంచైనా గ్రంథాలయంలోని ఈ పుస్తకాలు, ఈ జర్నల్స్ చదువుకుని విజ్ఞానాన్ని పెంచుకోవచ్చని ఏపీ నిట్ గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ టి.కార్తికేయ శర్మ తెలిపారు. ఏపీ నిట్ ఇంచార్జ్ డైరెక్టర్ డాక్టర్ ఎన్.వి.రమణారావు, రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో సంస్థలోని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ సెంట్రల్ లైబ్రరీలో నింబస్ రిమోట్ యాక్సెస్ సాఫ్ట్ వేర్ పై ఆయన అధ్యక్షతన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కార్తికేయ శర్మ మాట్లాడుతూ విద్యార్థులు వేసే ప్రతి అడుగు వారి విజయానికి మెట్టుగా నిలవాలన్నదే సంస్థ లక్ష్యమని, దీనిలోభాగంగానే విద్యార్థులకు అవసరమైన అన్ని వనరులను సమకూర్చుతున్నామని చెప్పారు.ఆధునిక డిజిటల్ యుగంలో అందివచ్చిన ప్రతి అవకాశాన్ని ఒడిసిపట్టుకుని ముందుకెళ్తే విజయ శిఖరాలను సులువుగా చేరుకోవచ్చన్నారు. అసిస్టెంట్ లైబ్రేరియన్ డాక్టర్ కమలా మోహంతి మాట్లాడుతూ మెరుగైన భవిష్యత్తు కోసం కలలు కనే విద్యార్థులకు ఈ నింబస్ సాఫ్ట్ వేర్ ఎంతగానో ఉపయోగపడుతుందని వివరించారు. రిసోర్స్ పర్సన్ మణికందన్ మాట్లాడుతూ నింబస్ సాఫ్ట్ వేర్ పనితీరు, దాని ప్రాధాన్యత, ఉపయోగాల గురించి వివరించారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ కాశీ అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## అసంపూర్తిగా ఉన్న గృహ నిర్మాణాల కోసం అదనపు ఆర్థిక సహాయం

మొదటిపేజీ తరువాయి

బి.సి.లు 27,150,ఎస్సీలు 18,452, ఎస్టీలు 3,293, పివిటిజిలు (ఆదివాసి గిరిజనులు) 541 మంది, లబ్ధిదారులు ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు.ఈ మేరకు లబ్ధిదారులు ఇల్లు పూర్తి చేసుకోవడానికి గృహ నిర్మాణ సిబ్బంది, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వార్డు ఎమెనిటీస్, ఎంపిడివోలు, మున్సిపల్ కమీషనర్లు ఈ విషయాన్ని విస్తృతంగా లబ్దిదారులకు అవగాహనపరచి త్వరిత గతిన ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకునేలా సమన్వయంతో కృషి చేయాలన్నారు. ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకోవడంలో నిధుల మంజూరు కొరకు మధ్యవర్తులు, ఇతరుల మోసపూరిత మాటలు నమ్మరాదని, ఏమైన సమస్యలు ఉన్న యెడల సంబంధిత మండల గృహనిర్మాణ కార్యాలయం,ఎంపిడివో, మున్సిపల్ కమీషనర్లను సంప్రదించాలన్నారు. కావున లబ్ధిదారులు అందరు ప్రభుత్వం అందిస్తున్న ఈఅదనపు ఆర్థిక లబ్దిసదవకాశాన్ని వినియోగించుకొని తమసొంత ఇంటికలసాకారం చేసుకోవాలన్నారు. హౌసింగ్ కాలనీవాసులు అంతర్గత రహదారులు నిర్మించాలని జిల్లా కలెక్టర్ వారికి విన్నవించగా సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి సదరు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.జిల్లా కలెక్టర్ వెంట ఏలూరు ఆర్డిఓ అచ్యుత్ అంబరీష్, జిల్లా గృహ నిర్మాణశాఖఅధికారి జి.సత్యనారాయణ,డిఈరమాకాంత్, ఎంపిడిఓ అమిలుజామా, వర్క్ఇన్స్పెక్టర్ కె. ప్రశాంత్, పంచాయతీ కార్యదర్శి ఎం శ్రీనివాస్, విఆర్ఓలు రాంబాబు, శ్రీను, దుర్గారావు ఉన్నారు.

## కుక్కునూరు - భద్రాచలం ప్రధాన రహదారికి మోక్షం

మొదటిపేజీ తరువాయి

సంకల్పించిన ప్రభుత్వం రూ.34.50 కోట్లు మంజూరు చేసింది. సాంకేతిక కారణాల వల్ల ఏడు నెలల పాటు రహదారి అభివృద్ధి పనులు నిలిచాయి. ఈ రహదారి సమస్యను ఎంపీ పుట్టా మహేష్ కుమార్ దృష్టికి కుక్కునూరు మండలానికి చెందిన నాయకులు, ప్రజలు తీసుకువచ్చారు. గుంతలు పడిన రహదారిలో తాము పడుతున్న ఇబ్బందులను ఎంపీ కి వివరించారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తక్షణం స్పందించిన ఎంపీ మహేష్ కుమార్ ఆర్ అండ్ బి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి, రహదారి అభివృద్ధి పనులు నిలిచిపోవడానికి గల కారణాలను ఆరా తీశారు. విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సాంకేతిక సమస్య అధిగమించేలా తన వంతు కృషి చేశారు. దీంతో రహదారి అభివృద్ధి పనులను దక్కించుకున్న కాంట్రాక్టర్ రెండు రోజుల క్రితం పనులు ప్రారంభించారు. గుంతలు పడి అధ్వానంగా ఉన్న రహదారిని తవ్వేసి, వెట్ మిక్స్ మెక్ డం పరచగా ప్రస్తుతం బీటీ వేసే పనులు ముమ్మురంగా జరుగుతున్నాయి. మే నెలాఖరు నాటికి పనులు పూర్తి చేయడమే లక్ష్యంగా అధికారులు చర్యలు చేపట్టారు. ఇక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను ఆర్.అండ్.బి డీఈ హరికృష్ణ పర్యవేక్షిస్తున్నారు. ఎంపీ మహేష్ కుమార్ చేసిన కృషి ఫలితంగా రహదారి అభివృద్ధి పనులు చేపట్టడంతో ఈ ప్రాంత ప్రజలు పడిన ఇబ్బందుల నుంచి విముక్తి లభించి నట్టయింది.

## వట్లూరు యంపిపి పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

మొదటిపేజీ తరువాయి

ఉన్న ఈ పాఠశాల మరింత ఉన్నత ప్రమాణాలతో పిల్లలకు విద్యాబోధన అందించాలన్నారు.అనంతరం విద్యార్థుల హాజరు పట్టీని కలెక్టర్ తనిఖీచేశారు. పాఠశాలకు మంగళ వారం 27మంది బాలబాలికలకు గాను, 18మంది హాజరుకావడం గుర్తించారు. ఒకవిద్యార్థి కొంత కాలంగా పాఠశాలకు రానప్పటికీ హాజరు నమోదు చేయడంపై సంబంధిత ఉపాధ్యాయుడు,తనికీ చేయవల్సిన ఎంఇఓను కలెక్టర్ మందలించారు. ఇటువంటి సంఘటనలు పునరావతమైతే శాఖా పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి. సావిత్రి, ఉపాధ్యాయుడు జి.వి.రంగమోహన్ లను పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్నం బడి భోజనం అమలు తీరును ఆరాతీశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం, వసతిసౌకర్యాలు ఉండేలా పర్యవేక్షించాల న్నారు. వీరి వెంట ఏలూరు ఆర్డిఓ అచ్యుత్ అంబరీష్, యంపిడివో అమిల్‌జామ, ఎంఇఓ ఎస్. నరసింహ మూర్తి, తదితరులు ఉన్నారు.

# భీమడోలు సమగ్ర నీటి పథకం పైప్ లైన్ పనులు ప్రారంభం



**భీమడోలు,మేజర్‌న్యూస్ :** పొలసాని పల్లి గ్రామానికి తాగునీటిగా గోదావరి జలాలను భీమడోలు సమగ్ర రక్షిత మంచినీటి పథకం ద్వారా ప్రత్యేకంగా సరఫరా చేసే పైపులైన్ మరమ్మతు పనులను బుధవారం ప్రారంభించినట్లు సర్పంచ్ షేక్ రహీమా బేగం హసేన తెలిపారు. పొలసాని పల్లి గ్రామంలో గల వివిధ రక్షిత నీటి పథకాల ద్వారా అందుబాటులో ఉన్న భూగర్భ జలాలను. ప్రజల అవసరాలకు అందజేస్తున్నారు. ఈ క్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు గోదావరి జలాలను తాగునీటిగా అందించేందుకు భీమడోలు మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం ఆవరణలో భీమడోలు సమగ్ర నీటి పథకాన్ని ఏర్పాటు చేశారు. దీని నుంచి ఇతర గ్రామాలతో పాటు, పొలసానిపల్లికి గోదావరి జలాలను సరఫరా చేసేందుకు భీమడోలు జంక్షన్ మీదుగా ప్రత్యేక పైపులైన్ ను ఏర్పాటు చేశారు. నిర్ణీత కాల వ్యవధిలో ప్రతిరోజు గోదావరి జలాలను రక్షిత నీటిపథకాల ద్వారా తాగునీటిగా అందజేస్తున్నారు. మిగిలిన సమయంలో బోరు జలాలను గ్రామస్తులకు రక్షిత నీటి పథకాల ద్వారా అందజేస్తున్నారు. ప్రస్తుత సర్పంచ్ హయాంలో అందుబాటులో ఉన్న రక్షిత నీటి పథకాలకు అదనంగా భీమడోలు విద్యుత్ ఉప కేంద్రానికి ఎదురుగా గోదావరి జలాల స్టోరేజ్ ట్యాంకును ప్రజల అవసరాలకు ఏర్పాటు చేశారు. దీనితో ప్రజలు రక్షిత నీటి పథకం ద్వారా గోదావరి జలాలు అందుబాటులో లేని సమయంలో సైతం, స్టోరేజీ ట్యాంకు వద్దకు వచ్చి గోదావరి జలాలను తాగునీటిగా తీసుకు వెళుతున్నారు. గత వారం రోజుల క్రితం గోదావరి జలాలను తాగునీటిగా సరఫరా చేసే పైపులైనుకు మరమ్మతులు వచ్చాయి. సమస్యను సర్పంచ్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి, గ్రామీణ నీటి సరఫరా పథకం భీమడోలు ఎఇ దృష్టికి తెచ్చారు. ఈ క్రమంలో మరమ్మతుకు గురైన పైపులైను ఆర్ అండ్ బి శాఖకు చెందిన రోడ్డు కింద ఉన్నట్టు గుర్తించారు. దీనిని మరమ్మతు పేర బాగు చేసే క్రమంలో రోడ్డు పాడయ్యే అవకాశం ఉన్నట్టు తెలిసింది. పనులు చేపట్టానికి వివిధ శాఖల అనుమతులు సైతం అవసరమయ్యాయి. దీనితో సర్పంచ్ సమస్యను ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు దృష్టికి తెచ్చారు. ప్రస్తుత సీజన్లో తాగునీటి సమస్య పరిష్కారానికి అత్యధిక ప్రధాన్యత ఇస్తున్న శాసనసభ్యులు మరమ్మతుకు గురైన పైపులైన్ ప్రాంతంలో ఆర్ అండ్ బి రోడ్డుకు ఇబ్బందులు లేని విధంగా నూతన పైపులైన్ వేసేందుకు అనుమతించారు. అవసరమైన నిధులను మంజూరు చేశారు. దీనితో సర్పంచ్ బుధవారం పనులను ప్రారంభించారు. గురువారం నాటికి పనులు పూర్తయ్యే అవకాశం ఉందని తెలిపారు. గోదావరి జలాలను తాగునీటిగా పొలసానిపల్లి గ్రామస్తులకు అందజేసేందుకు కృషిచేసిన సర్పంచ్‌తో పాటు, వారికి అండగా నిలిచిన ఉంగుటూరు శాసనసభ్యులను పలువురు అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామంలో గల రక్షిత నీటి పథకాల వద్ద నీటిని విడుదల చేసే వాల్వులు వద్ద లీకైన నీటితో జలాలు కలుషితమయ్యే అవకాశం ఉందని గుర్తించామన్నారు. దీని నివారణకు శాసనసభ్యులు వాల్వులు ఉన్న ప్రాంతంలో సిమెంట్ కట్టడాల నిర్మించడంతోపాటు, వాటిపై వాటి రక్షణ, జలాల కలుషితం కాకుండా చూసేందుకు సిమెంట్ కట్టడాలపై కాంక్రీట్ దిమ్మలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

# విద్యార్థులు ఉత్తమ లక్షణాలతో ఉన్నత స్థితికి చేరుకోవాలి

### నన్నయ్య వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సుధాకర్

**ఏలూరు, మేజర్‌న్యూస్ :** విద్యార్థినులు ఇంట్లో పెద్దలను, తల్లిదండ్రులను గౌరవించాలని, తమలో అంతర్గతంగా ఉన్న శక్తిని గ్రహించి బహిర్గతపరచుకొని జీవితంలో ఉన్నత స్థానానికి చేరు కోవాలని ప్రొఫెసర్ సుధాకర్ అన్నారు.స్థానిక సెయింట్ థెరీసా మహిళా స్వయం ప్రతిపత్తి కళాశాలలో డిగ్రీ మూడవ సంవత్సరం విద్యార్థినులు ఇంటర్న్‌షిప్ ముగించుకుని త్వరలో డిగ్రీ పట్టాను తీసుకుని కళాశాల నుంచి బయట ప్రపంచంలోనికి అడుగు పెడుతున్నారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘ కార్యవర్గ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సుధాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థినులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆయన తన ప్రసంగంలో విద్యార్థినిలు ఒక నిర్దిష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని జీవితంలో ముందుకు సాగాలన్నారు.ఆప్రయత్నంలో వచ్చే ఒడిదుడుకుల ను ఎంతో ధైర్యంతో, నేర్పుతో ఎదుర్కోవాలని సూచించారు. విద్యార్థినులు వీర వనితల విజయ గాథలను వింటూ తమలో స్ఫూర్తిని నింపుకుని ముందుకు సాగుతూ మట్టిలో మాణిక్యాల మెరవాలని ఆకాంక్షించారు. అధ్యాపకుల సహకారంతో పరిశోధనా రంగంలో ముందుకు దూసుకు పోవాలని పిలుపునిచ్చారు.కళాశాల విద్యార్థి సంఘ కార్యదర్శులు కుమారి కె లక్ష్మీ ప్రసన్న ,జ్ఞాని జైన్‌లు సభకు కళాశాల పిజి,యు.జి వార్షిక నివేదిక సమర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల సుపీరియర్, కరస్పాండెంట్ మదర్ ఎర్నెస్టైన్ ఫెర్నాన్ డేస్,కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ మెర్సీ మాట్లాడుతూ విద్యార్థినులు ఈమూడు సంవత్సరాల కాలంలో కళాశాలలో తాము పెంపొందించుకున్న విలువలను, నేర్చుకున్న వివిధ రకాలైన అంశాలను ఆసరాగా చేసుకునే జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా అనేక రంగాలలో ప్రతిభా వంతులైన విద్యార్థినులకు అవార్డులను ప్రదానం చేశారు.విద్యా సంవత్సరం ఆరంభం నుంచి ఇప్పటివరకు వివిధ సంఘాలు,సభలలో సభ్యులుగా ప్రతినిధులుగా ఉన్న విద్యార్థి కార్యవర్గ సంఘం ఎంతో సంఘటితంగా కార్యక్రమాలను నిర్వహించారని ప్రిన్సిపల్ సిస్టర్ మెర్సీ ప్రశంసించారు.కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ మరియ క్రిస్టియ, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ సిస్టర్ సుశీల,ఇంటర్మీడియట్ వైస్ ప్రిన్సిపల్ సిస్టర్ ఫాతిమా డిగాల్, వివిధ విభాగాల అధిపతులు,అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు. కళాశాల మ్యాథమెటిక్స్ అండ్ స్టాటస్టిక్స్ విభాగాధిపతి గోపినాథ్, అధ్యాపకులు శ్రావణి, పిపూజిత, దుర్గాదేవి, జి.జ్యోతి, ఎన్.జ్యోతి కార్యక్రమాన్ని నిర్వహించారు.

# సంస్థాగతంగా బిజెపి బలోపేతానికి కృషి చేయాలి





### బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి

**ఏలూరు, మేజర్ న్యూస్:**ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని బిజెపి బూత్, మండల కమిటీలను త్వరగా పూర్తి చేసి పార్టీ సంస్థాగత బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి కోరారు. మంగళవారం ఏలూరు జిల్లా బిజెపి కార్యాలయంలో బిజెపి ఏలూరు అసెంబ్లీ సంస్థాగత వ్యవహారాలపై పార్టీ ముఖ్య నేతలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు చౌటుపల్లి విక్రమ్ కిషోర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి పాల్గొని బిజెపి నాయకులకు పలు సూచనలు చేశారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు బూత్, మండల కమిటీలను త్వరితగతిన పూర్తి చేసి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని గారపాటి చౌదరి సూచించారు. ఈ సందర్భంగా ఏలూరు పట్టణానికి చెందిన 50 మంది బిజెపిలో చేరేందుకు ముందుకు రాగా వారికి బిజెపి కండవా కప్పి గారపాటి చౌదరి,విక్రమ్ కిషోర్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు నడపన ధాన భాస్కర్, కోటప్రోలు కృష్ణ,బిజెపి ఏలురు అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ గాది రాంబాబు, నేషనల్ కౌన్సిల్ సభ్యులు యం.రామకృష్ణ, వివిధ మండలాధ్యక్షులు దొడ్డిగర్ల శేషశయన, ఏలంట్ల జ్యోతి కుమార్, బర్మా లక్ష్మణరావు, బాడిత నారాయణ, లక్కోజు ఆచారి, అగ్రహారపు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల రక్షణే ధ్యేయంగా పనిచేయనున్న శక్తి టీమ్‌లు



**భీమడోలు, మేజర్‌న్యూస్ :** మహిళల రక్షణే ధ్యేయంగా నూతనంగా ఏర్పాటు చేసిన శక్తి టీమ్‌లు పని చేస్తాయని, భీమడోలు ఎస్సై సుధాకర్ తెలిపారు. భీమడోలు శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో మంగళవారం విద్యార్థులకు శక్తి యాప్‌పై అవగాహన కార్యక్రమాన్ని ఎస్సై నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ బొమ్మ రవికుమార్, శక్తి టీంసభ్యులు చలపతిరావు, రత్న మౌనికలతో కలిసి శక్తి గోడపత్రికలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శక్తి యాప్ ద్వారా అందుబాటులోనికి వచ్చిన సేవలు, కలిగే ప్రయోజనాలు, ట్రాఫిక్ నిబంధనలు ఇతర అంశాల గురించి వివరించారు. కార్యక్రమంలో శక్తి యాప్ టీంతో పాటు, కళాశాలకు చెందిన పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

### ద్విచక్ర వాహనం డిక్కీలో నుండి

### రూ.72 వేల నగదు అపహరించిన గుర్తు తెలియని వ్యక్తులు

**ఏలూరు, క్రైమ్ మేజర్‌న్యూస్ :** ఏలూరు మూడవ పట్టణ పరిధి నరసింహరావుపేట లో యాక్సిస్ బ్యాంకు ఏటీఎం మిషన్ నుండి 72 వేల నగదు డ్రా చేసుకొని ద్విచక్ర వాహనం డిక్కీలో భద్రపరచుకున్న బాధితుడు. అనంతరం డీసీసిబీ బ్యాంక్ కార్యాలయంలోకి వెళ్లి తిరిగి వచ్చేసరికి ద్విచక్ర వాహనం డిక్కీ లో ఉన్న నగదును అపహరించిన గుర్తు తెలియని వ్యక్తులు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పూర్తి వివరాలు సేకరిస్తున్న ఏలూరు మూడో పట్టణ పోలీసులు.

## మీటర్ రీడర్స్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం




**నర్సాపురం, మేజర్ న్యూస్:** గత 15 ఏళ్లుగా విద్యుత్ రంగంలో మీటర్ రీడర్స్‌గా పనిచేస్తున్న వారి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం ఈ ఈ కార్యాలయం దగ్గర నిరసన తెలిపారు. విద్యుత్ రీడర్స్ సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. స్మార్ట్ మీటర్లు ప్రవేశపెడుతున్న తరుణంలో మీటర్ రీడర్స్ ఉపాధి కోల్పోతున్నారని, విద్యుత్ సంస్థలో ప్రత్యామ్నాయ అవకాశాలు కల్పించాలని పేర్కొన్నారు. 2024లో అడిషనల్ సెక్రటరీ, డిస్కమ్ సిఎండీలతో జరిగిన సమావేశంలో మీటర్ రీడర్స్‌కు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించేందుకు అంగీకరించారని, ఎస్కో ఎకౌంటు ద్వారా జీతాలు చెల్లించేందుకు కూడా పై అధికారులు ఆదేశించినప్పటికీ అమలు కాలేదు అన్నారు. 2023 తర్వాత ఒక్క రూపాయి కూడా పెంచలేదని సంఘం ప్రతినిధుల ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్న అర్హత కలిగిన వారిని సబ్ సర్కిల్ కార్యాలయాల్లో షిఫ్ట్ ఆపరేటర్లుగా, వాచ్ వార్డులు, కంప్యూటర్ ఆపరేటర్లు, అటెండర్లుగా నియమించాలని తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసరావు, డివిజన్ అధ్యక్షులు కే చంద్రశేఖర్, ఏఐటిసి నాయకులు నెక్కంటి సుబ్బారావు, ఆరేటి మృత్యుంజయ, రీడర్స్ సంఘం నాయకులు వెంకట్రావు, సూర్య, సాగర్ ప్రసాద్, ప్రవీ ణ్, పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి నాటికల పోటీలలో ఉత్తమ ప్రదర్శనగా చిగురు మేఘం





పాలకొల్లు,మేజర్‌న్యూస్: కళా పరిషత్ ఆధ్వర్యంలో ఈనెల 15,16,17 తేదీలలో పాలకొల్లు బస్టాండ్ సెంటర్ లోని అడబాల థియేటర్స్ వెనుక గల ఖాళీ స్థలంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కళావేదికపై మూడు రోజులు పాటు అత్యంత వైభవంగా నిర్వహించిన జాతీయస్థాయి నాటికల పోటీలలో అమరావతి ఆర్ట్స్ గుంటూరు వారి చిగురు మేఘం నాటిక ఉత్తమ ప్రదర్శనగా నిలిచింది.ద్వితీయ ఉత్తమ ప్రదర్శనగా చైతన్య కళా స్రవంతి విశాఖపట్నం వారి (అ)సత్యం నాటిక బహుమతి సాధించింది తృతీయ ఉత్తమ ప్రదర్శనగా ఉషోదయ కళానికేతన్ కట్రపాడు వారి కిడ్నాప్ నాటిక బహుమతి పొందింది.జ్యూరీ ప్రదర్శనగా మైత్రి కళానిలయం విజయవాడ వారి బ్రహ్మ స్వరూపం నాటిక బహుమతి సాధించింది.ఉత్తమ రచయితగా అరవింద ఆర్ట్స్ తాడేపల్లి వారి విడాకులు కావాలి నాటిక రచయిత వల్లూరు శివప్రసాద్ ప్రసాద్, ఉత్తమ దర్శకునిగా (అ)సత్యం నాటిక దర్శకుడు పీ బాలాజీ నాయక్ బహుమతి పొందారు .ఉత్తమ నటుడిగా చిగురు మేఘం నాటికలో చెన్నయ్య పాత్రధారి కావూరి సత్యనారాయణ, ఉత్తమ నటిగా ఇది రహదారి కాదు నాటికలో సముద్రాలు పాత్రధారిణి బి నాగరాణి ,ఉత్తమ ప్రతినాయకుడిగా (అ)సత్యం నాటికలో రఘుపతి పాత్రధారి వై అనిల్ కుమార్ ఉత్తమ హాస్యనటునిగా మా ఇంట్లో మహాభారతం నాటికలో వాసుదేవరావు పాత్రధారి పి.పండు బహుమతులు అందుకున్నారు. ద్వితీయ ఉత్తమ నటునిగా (అ)సత్యం నాటికలో శివయ్య పాత్రధారి పి.బాలాజీ నాయక్ ద్వితీయ ఉత్తమ నటిగా కిడ్నాప్ నాటికలో వసుంధర పాత్రధారిని ఎస్ అమృత వర్షిని ఉత్తమ క్యారెక్టర్ నటునిగా విడాకులు కావాలి నాటికలో శ్రీనివాసరావు పాత్రధారి గంగోత్రి సాయి ఉత్తమ క్యారెక్టర్ నటిగా మా ఇంట్లో మహాభారతం నాటికలో అన్నపూర్ణ పాత్రధారిని ఎస్ జ్యోతి రాణి బహుమతులు పొందారు .ఉత్తమ రంగాలంకరణ బ్రహ్మ స్వరూపం, ఉత్తమ సంగీత దర్శకునిగా (అ)సత్యం నాటిక సంగీత దర్శకుడు పీ లీలామోహన్ ఉత్తమ మేకప్ ఆర్టిస్ట్ గా ఇది రహదారి కాదు పి గిరిధర్ , జూరిబహుమతి కిడ్నాప్ నాటికలో ఉదయ్ పాత్రధారి చిరంజీవి లోకేష్ ,మా ఇంట్లో మహాభారతం లో హరిచంద్ర రావు పాత్రధారి పి శ్రీహరి బహుమతులు పొందారు న్యాయం నిర్ణేతలుగా పంపన దయానంద బాబు (కాకినాడ) గెద్ద వరప్రసాద్( విజయనగరం)గుత్తు చిన్నారావు (శ్రీకాకుళం)వ్యవహరించారు అనంతరం పాలకొల్లు కళాపరిషత్ అధ్యక్షులు కేవీ కృష్ణ వర్మ అధ్యక్షతన జరిగిన బహుమతి ప్రధానోత్సవ సభ జరిగింది సంస్థ ఉపాధ్యక్షుడు విటాకుల రమణ స్వాగతం పలుకగా మరో ఉపాధ్యక్షులు కేఎస్పీఎన్ వర్మ సభను ప్రారంభించారు, సభాధ్యక్షులు కె.వి కృష్ణ వర్మ మాట్లాడుతూ పాలకొల్లు ప్రజలు, దాతలు సహాయ సహకారంతో ఈ పరిషత్ ను దిగ్విజయంగా నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు .కళాపరిషత్తులో చివరి రోజు ప్రదర్శించిన నాటికలకు జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మేకా శేషుబాబు ఎస్సీ కమిషన్ మాజీ సభ్యులు చెల్లెమ్మ ఆనంద ప్రకాష్, పాలకొల్లు జడ్పిటిసి నడపనగోవిందరాజులు నాయుడు సత్కరించి మెమొంటోళ్లు అందజేశారు ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం బి వి ఆర్ కళాపరిషత్ అధ్యక్షులు బుద్ధాల వెంకట రామారావు ,సినీ దర్శకులు కొంగరపి వెంకటరమణ ,సంస్థ గౌరవ అధ్యక్షుడు మేడి కొండ శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి మానాపురం సత్యనారాయణ ,కార్యదర్శి జక్కంపూడి కుమార్ ,కోశాధికారి కొనిజేటిగుప్త సహాయ కార్యదర్శి రెడ్డి వాసు కార్యవర్గ సభ్యులు షేక్ పీర్ సాహెబ్ సామంచి శ్రీనివాసరావు శాస్త్రి ,నడపన శ్రీనివాసరావు ,అంగర వీరభద్ర కుమార్ కొల్లి కొండ ప్రసాద్ ,జిఎస్ఎన్ఆర్ రవి వీరవాసరం కళాపరిషత్ అధ్యక్షులు గుండా రామకృష్ణ కొంతేరు యూత్ క్లబ్ కళాపరిషత్ అధ్యక్షులు అంబటి మురళీకృష్ణ ,భీమవరం కళారంజని కళాపరిషత్ అధ్యక్షులు జవ్వాది దాశరధి శ్రీనివాస్ , రాయకుదురు శ్రీకృష్ణదేవరాయ నాటక పరిషత్ అధ్యక్షులు కె ఎస్ ఆర్ కె గోపాలకృష్ణ హరివిల్లు సంస్థ అధ్యక్షులు వంగా నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణుల సంక్షేమానికి బడ్జెట్‌లో నిధుల కేటాయింపు పట్ల హర్షం



భీమవరం, మేజర్ న్యూస్ : బ్రాహ్మణుల సంక్షేమానికి రాష్ట్ర బడ్జెట్ లో కూటమి ప్రభుత్వం నిధుల కేటాయింపుపై భీమవరం బ్రాహ్మణ ప్రతినిధులు హర్షం ప్రకటించారు. మంగళవారం భీమవరంలో జరిగిన సమావేశంలో బ్రాహ్మణులు టీడీపి సాధికారిత సమితి జిల్లా కన్వీనర్ చెరుకుపల్లి సంతోష్, సంఘ సేవకులు చెరుకువాడ రంగసాయి, జిల్లా బ్రాహ్మణ సంఘం సభ్యులు బ్రహ్మజ్యోసుల ప్రసాద్ మాట్లాడుతూ బ్రాహ్మణుల సంక్షేమానికి బడ్జెట్ లో రూ 324 కోట్లు కేటాయించడం హర్షించదగ్గ విషయమని, ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు బ్రాహ్మణులకు సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చి నేడు బడ్జెట్‌లో కేటాయించడం, ప్రతి దేవాలయాల్లో బ్రాహ్మణులకు ప్రత్యేక స్థానం కల్పించడం ఒక శుభ పరిణామమని అన్నారు. ఎంతోకాలంగా అన్ని రంగాల్లో బ్రాహ్మణులు వెనుకబడి ఉన్నారని, గురువు స్థానాల్లో ఉన్న బ్రాహ్మణులకు న్యాయం చేయాలని ప్రభుత్వం ముందుకు రావడం బ్రాహ్మణులలో ఒక ఉత్తేజాన్ని నింపిందని అన్నారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు.

# మాదిగ అమరవీరుల కుటుంబానికో ఉద్యోగం ఇవ్వాలి



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్:** 30 ఏళ్ల ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి తెరదించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని తెలుగుదేశం పార్టీ ఎస్సీ విభాగం జిల్లా కార్య కార్యనిర్వాహక కార్యదర్శి, న్యాయవాది చెప్పులు వాసు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర యూనిట్ గా ఎస్సీ వర్గీకరణ అమలు చేసేందుకు క్యాబినెట్ తీర్మానం చేయడం పట్ల యావత్ మాదిగ జాతి చంద్రబాబుకి రుణపడి ఉంటుందని తెలిపారు. మంత్రివర్గ నిర్ణయాన్ని అభినందిస్తూ తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో కడకట్లలో ఉన్న బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహానికి తెలుగుదేశం పార్టీ ఎస్సీ విభాగం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చెప్పుల వాసు మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు నిర్ణయం తీసుకోవడం సంతోషంగా ఉందన్నారు. మాల మాదిగల అందరికీ సమాన న్యాయం చేసేలా సీఎం చంద్రబాబు ముందుకు వెళ్తున్నారని కొనియాడారు. గతంలోనే రామచంద్ర రాజు కమిషన్ వేసి సీఎం చంద్రబాబు ఎస్సీ వర్గీకరణ అమలు చేశారని ఫలితంగా అప్పట్లో 25 వేల మంది మాదిగ మాదిగ ఉప కులాలవారికి ప్రభుత్వ ఉద్యోగాలు పొందారని ఆయన గుర్తు చేశారు. రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు పెద్ద మనసు చేసుకొని 30 ఏళ్ల వర్గీకరణ ఉద్యమంలో అశువులు బాసిన మాదిగ అమరవీరుల కుటుంబాలలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగంతో పాటు ఆ కుటుంబాలకు ఆర్థిక సాయం అందించాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ దళితుల విభాగం నాయకులు గెద్దాడ రాజు, మార్లపూడి మహేష్, మెరుపు సంతోషరావు, సీలి వెంకటాచలం, పెనుమాక రాకేష్, బొల్లిపో రత్నాజీ, గాలికి ప్రేమ్ కుమార్, పెద మూర్తి చిన్ని తదితరులు పాల్గొన్నారు.

## బాల్ బ్యాట్మెంటన్ పోటీలలో వైవిఎన్ఆర్ కళాశాలకు ద్వితీయ స్థానం



**కైకలూరు, మేజర్‌న్యూస్ :** సిద్ధార్థ మహిళా కళాశాల విజయవాడ నందు నిర్వహించిన కృష్ణ యూనివర్సిటీ మహిళా అంతర్ కళాశాల బాల్ బ్యాట్మెంటన్ పోటీలలో వైవిఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు ద్వితీయ స్థానం లభించినట్టు కళాశాల ప్రిన్సిపల్ వై శ్రీలత తెలిపారు.గెలుపొందిన విద్యార్థులు కోటేశ్వరమ్మ, షారోన్ రోజా, నవ్య, ఇందిరా ఇంటర్ యూనివర్సిటీ బ్యాట్మెంటన్ పోటీలలో పాల్గొనేందుకు అర్హత సాధించారు. ఈనెల 29 నుండి ఏప్రిల్ ఒకటో తారీకు వరకు జరిగే ఏవి ఇండియా బాల్ బాట్మెంటన్ పోటీలో అలగప్ప యూనివర్సిటీ నందు జరిగే పోటీలలో పాల్గొంటారని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్, డి. ఉదయ ప్రసాద్, ఎం హరి ప్రసాద్, గెలుపొందిన విజేతలకు అభినందనలు తెలిపారు.

## ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ మాలల మానవ హారం



నర్సాపురం, మేజర్ న్యూస్ :కూటమి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా బిల్లు ప్రవేశ పెట్టడాన్ని నిరసిస్తూ వ ం ం గ ళ వా ర ం నియోజకవర్గ మాలల ఐక్యవేదిక ఆధ్వర్యంలో స్థానికఅంబేద్కర్ సెంటర్లోధర్నా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమానులు వేసి నివాళులర్పించి అనంతరం అంబేద్కర్ సెంటర్లో మానవహారం నిర్వహించి ధర్నా చేశారు. ఎస్సీ వర్గీకరణ పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని కూటమి ప్రభుత్వం దీనిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో దళిత నాయకులు ఇంజేటి జాన్ కెనడి, కాకిలేటి ఆనంద్ కుమార్, సోడదాసి శ్రీధర్, దొండపాటి స్వాములు, అడిదెల శరత్, చిన్నం వెంకట్రావు, కొల్లా బత్తుల రవికుమార్, డి.హెన్లి, వర్ధనపు యేసు రత్నం, నల్లి జెవి.ఆర్, వర్ధనపు సుధాకర్, దాసరి రాజు,పాలపర్తి బోసు, మైల బత్తుల శ్రీను, చిలకపాటి జోసెఫ్, జిల్లెల్ల దిలీప్ కుమార్,రాపాక గోవర్ధన్, పాకెర్ల ప్రసాద్ బాబు,తోట చిట్టిబాబు, గాది రవి,వర్ధనపు విజయ్, దొండపాటి వెంకట్, గాది కుమార్ రాజు, గోగులమండ చంద్రశేఖర్, సోడదాసు రత్నరాజు, వర్ధనపు టింకు, గోరింకల వినోద్, గొట్టుముక్కల వేణు, యోనా తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులు తనిఖీ చేసిన మున్సిపల్ కమిషనర్



**నరసాపురం, మేజర్‌న్యూస్:** పట్టణంలో పలు వార్డుల్లో మంగళవారం మున్సిపల్ కమిషన్ ఎం.అంజయ్య సిబ్బంది తోపలు పర్యటించి పారిశుద్ధ్య పనులను తనిఖీ చేశారు. పనులలో లోపాలు లేకుండా పక్కాగా నిర్వహించాలని సానిటరి సిబ్బందిని ఆదేశించారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని సూచిం చారు. ఇంటి పన్ను మంచినీటి కుళాయి పన్నుల వసుళ్లపై మున్సిపల్ సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. పట్టణం లో ఏ అభివృద్ధిపని చేపట్టాలన్న పన్నుల వసూలు కీలకమని అన్నారు.నూరు శాతం పన్నుల వసూళ్లకు సచివాలయాలలోని వార్డు కార్యదర్శులు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో సానిటరి ఇన్స్పెక్టర్ వేంద్ర ప్రసాద్.పాత్రుడు రెవెన్యూ అధికారులు అడబాల నానాజీ, డిఈ ప్రవీణ్ చంద్ర, ఏఈ కిషోర్,సానిటరి మేస్త్రి కిషోర్ నరేష్ సచివాలయ సిబంది పాల్గొన్నారు.

# సింగిల్ విండో పథకం ద్వారా 41 పరిశ్రమలకు అనుమతులు





**13 పరిశ్రమలకు రూ.1. 68 కోట్ల ప్రోత్సాహకాలు**
**భద్రతా నిబంధనలు పాటించని పరిశ్రమలపై**
**కేసులు నమోదు చేయండి**

**ఏలూరు,మేజర్‌న్యూస్ :**జిల్లాలో 41మంది ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు పరిశ్రమల ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. స్థానిక కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశపు హాలులో మంగళవారం జిల్లా పారిశ్రామిక, ఎగుమతి ప్రోత్సాహక కమిటీ, జిల్లా పారిశ్రామిక భద్రతా కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధ్యక్షతన జరిగింది.ఈసందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ పారిశ్రామికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నదని, ప్రభుత్వ ప్రాధాన్యతను ననుసరించి పరిశ్రమల ఏర్పాటుకు దరఖాస్తు చేసుకున్న ఔత్సాహిక పారిశ్రామికవేత్తల దరఖాస్తులను పరిశీలించి నిబంధనల మేరకు ఉన్న దరఖాస్తులకు సింగిల్ విండో పథకం ద్వారా నిర్దేశించిన సమయంలోగా అనుమతులు మంజూరు చేస్తున్నామన్నారు. పరిశ్రమల అభివృద్ధి పాలసీని అనుసరించి 13పరిశ్రమలకు 1.68 కోట్ల రూపాయలను ప్రోత్సాహకాలుగా మంజూరు చేసినట్లు చెప్పారు. జిల్లాలో వివిధ పరిశ్రమల ఉత్పత్తులకు ఆన్లైన్ ద్వారా డిజిటల్ మార్కెటింగ్ మరింతపెరిగేలాఅధికారులుచర్యలు తీసుకోవాల న్నారు.జిల్లాలో భద్రతా నిబంధనలను పాటించని పరిశ్రమలపై కేసులు నమోదు చేయాలనీ జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. పరిశ్రమలలో పనిచేసే కార్మికులకు భద్రత ప్రధానమన్నారు.జిల్లాలో గత రెండు నెలల్లో పరిశ్రమలలో ప్రమాదాల కారణంగా మరణాలు సంభవించడంతో పాటు, కొంతమంది కార్మికులు గాయాలపాల య్యారన్నారు. పరిశ్రమలలో పనిచేసే కార్మికులకు భద్రత ప్రధానమని, జిల్లాలో అటువంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. జిల్లాలోని పరిశ్రమాలన్నింటిలోనూ భద్రతా పరమైన అంశాలను పరిశీలించి, నిబంధనలు పాటించని పరిశ్రమల యజమానులకు షోకాజ్ నోటీసులు జారీచేసి, కేసులు నమోదు చేయాలనీ ఇన్స్పెక్టర్ అఫ్ ఫ్యాక్టరీస్, జిల్లా అగ్నిమాపక శాఖాధికారులను కలెక్టర్ ఆదేశించారు. అన్ని పరిశ్రమలలోనూ ప్రమాద సమయంలో అత్యవసర పరిస్థితులలో తీసుకోవలసిన చర్యలు గురించి 'మాక్ డ్రిల్' ప్రతీ సంవత్సరం నిర్వహించేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు. అత్యవసర సమయంలో బయటకు వచ్చే రక్షణ దారులపై కార్మికులకు పరిశ్రమలలో భద్రతా చర్యలను అధికారులతో పాటు ట్రేడ్ యూనియన్ వారు కూడా ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ సుబ్రహ్మణ్యేశ్వరరావు, డిఆర్డిడిఏ పీడీ ఆర్. విజయరాజు, హార్టికల్చర్ డిడి రామ్మోహన్,ఎల్డిఎమ్ నీలాద్రి, కార్మిక శాఖ ఉప కమీషనర్ పి . శ్రీనివాస్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ వెంకటేశ్వరరావు, ఇన్స్పెక్టర్ అఫ్‌ఫ్యాక్టరీస్ శ్రీనివాసరావు, వివిధశాఖల అధికారులు, పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యలో క్లస్టర్ విధానం
# ఎస్ఎంసి, హెచ్ఎం, ఎంఇఓలతో సమాలోచనలు





**ఏలూరు, మేజర్ న్యూస్ :** పాఠశాల విద్యాశాఖలో కీలకమైన స్కూల్ కాంప్లెక్స్ ల స్థానంలో క్లస్టర్స్ పునర్నిర్మాణంపై స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో ఏలూరు డివిజన్ ఎస్ఎంసి,హెచ్ఎం, ఎంఇఓలతో ,విద్యాశాఖ నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పాల్గొన్నారు. జీఓ 117 రద్దు నేపథ్యంలో పాఠశాలలను శాటిలైట్ స్కూల్స్, ఫౌండేషనల్ స్కూల్స్, బేసిక్ ప్రైమరీ, మోడల్ ప్రైమరి,హై స్కూల్స్‌గా మార్పులకు సంబంధించి తల్లిదండ్రులకు,స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులకు వివరించి పాఠశాలవారీగా తీసుకున్న అభ్యంతరాలను, అంగీకారాలను ఈ సందర్భంగా కలెక్టర్ ఆరాతీశారు.

సమావేశంలో ఏలూరు డివిజన్‌లోని 11 మండలాలకు చెందిన ఆయా పాఠశాలల్లో ఎంఇఓలు, ఎస్ఎంసి చైర్మన్‌లు, హెచ్ఎంలు పాల్గొని స్కూల్ మోనిటరింగ్ కమిటీలో తీసుకున్న తీర్మానాల వివరాలను వివరించారు.

సదరు విషయంపై మరోసారి చర్చించుకొని తెలిపితే,తుదిగా స్కూల్ మేనేజింగ్ కమిటీ తీసుకున్న నిర్ణయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటలక్ష్మమ్మ, ఆయా పాఠశాలల్లో ఎంఇఓలు, ఎస్ఎంసి చైర్మన్‌లు, హెచ్ఎం లు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ కేసులు వేగంగా పరిష్కరించాలి

**– అట్రాసిటీ కేసుల పురోగతిపై డివిజన్ల వారీగా సమీక్షించిన కలెక్టర్ కె. వెట్రిసెల్వి**



**ఏలూరు, మేజర్ న్యూస్ :** ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారంలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అన్నారు. స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో మంగళవారం జిల్లాస్థాయి విజిలెన్స్, మోనిటరింగ్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, కమిటీ సభ్యులు జి.మోహన్ రావు, టి. రాజేష్ బాబు, ఎల్. ప్రవల్లిక, మట్టారాజు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో భాధితులకు సత్వర న్యాయం చేసేందుకు కేసుల ధర్యాప్తు పూర్తిచేసి నిర్ధేశించిన సమయంలోపు చార్జిషీటు ధాఖలు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా అట్రాసిటీ కేసుల పురోగతిపై డివిజన్ల వారీగా కలెక్టర్ సమీక్షించారు. దర్యాప్తులో పూర్తి ఆధారాలు సేకరించి సకాలంలో ఛార్జిషీటు ఫైల్ చేయాలన్నారు. రానున్న సమావేశం నాటికి నిర్ధేశించిన సమయంలోపు ఛార్జిషీటు ధాఖలు చేయని ఏఒక్కకేసు పెండింగ్ లో ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రతి మూడు నెలలకు తప్పనిసరిగా ఒకసారి జిల్లాస్థాయి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ సమావేశం నిర్వహించాలన్నారు.గిరిజన ప్రాంతంలోని పాఠశాలల్లో విద్యార్థులకు ఆట సామాగ్రి అందుబాటులో ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల విషయంలో జిల్లా యంత్రాంగం పటిష్టంగా పనిచేయడం మూలంగా కేసులుకూడా తగ్గుముఖం పట్టాయని పలువురు కమిటీ సభ్యులు పేర్కొన్నారు. గిరిజన ప్రాంతంలో పలు రోడ్ల అభివృద్ధికి నిధులు కేటాయించడం జరిగిందని సదరు పనులు పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో గత ఏడాది ఆగస్టు నుంచి ఈఏడాది ఫిబ్రవరి మాసం వరకు 41 ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదయ్యాయన్నారు. 41 కేసులకు సంబంధించి రూ. 25.50 లక్షలు పరిహారం మంజూరు చేయడం జరిగిందన్నారు. మరో రూ. 13.25 లక్షలు పరిహారం ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. సమావేశంలో నూజివీడు సబ్ కలెక్టర్ బి. స్మరణ్ రాజ్, అడిషనల్ ఎస్పీ ఎన్. సూర్యచంద్రరావు, ఐటిడిఏ పివో కె. రాములు నాయక్, డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, సోషల్ వెల్ఫేర్ జెడి జయప్రకాష్, డి ఆర్ డి ఎ పిడి ఆర్.విజయరాజు,ఆర్డివోలు అచ్యుత్ అంబరీష్, ఎం.వి. రమణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ మాల సంఘాల ధర్నా



**భీమవరం, మేజర్ న్యూస్:** ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకిస్తూ మాల సంఘాల జేఏసి ఆధ్వర్యంలో భీమవరం అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాల సంఘాల నాయకులు కోనా జోసెఫ్, చికటిపల్లి మంగరాజు, గంటా సుందర్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం కేబినెట్ లో తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నామని, వెంటనే ఆ నిర్ణయాన్ని వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. మీసాల జైరాజ్, కేసి రాజు మాట్లాడుతూ మిశ్రా అన్ని జిల్లాలో తిరిగి ప్రభుత్వం రిజిస్ట్రేషన్ సంస్థలను రమ్మని పిలిచారని, ఈ రిపోర్ట్ నే ప్రభుత్వానికి ఇచ్చి తప్పుడు సంకేతాన్ని అందించారని వారు ఆరోపించారు. దీనిని పూర్తిగా నిరసిస్తున్నామని అన్నారు. దీనిని నిరసిస్తూ 20న జిల్లా కలెక్టర్ వద్ద ధర్నా నిర్వహిస్తామని అన్నారు. ఈ ధర్నాలో ఈది రవికుమార్, బేతాల కమలాకర్, గాతల సందీప్, గొల్ల రాజ్ కుమార్, అంబటి ఆనంద్ కుమార్, పట్టెం శుభకర్, కొండేటి లాజర్, బండి మధు తదితరులు పాల్గొన్నారు.

## ప.గో.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన డాక్టరు జి.గీతాబాయి



**భీమవరం,మేజర్‌న్యూస్ :**పశ్చిమగోదావరి జిల్లా భీమవరం కేంద్రంగా వున్న డిఎంఅండ్ హెచ్‌ఓ కార్యా లయంలో మంగళవారం ఉదయం డిఎం అండ్ హెచ్‌ఓగా డాక్టర్ జి.గీతా బాయి పదవి బాధ్యతలు చేపట్టారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో గతంలో డీఎంహెచ్‌ఓగా పనిచేసిన డాక్టర్ డి.మహేశ్వరరావు స్వచ్ఛంద పదవి విరమణ తీసుకోవడంతో ఈ ఖాళీ ఏర్పడింది. అనంతరం డిఎం అండ్ హెచ్ ఓగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ డిప్యూటీ డిఎంఅండ్ హెచ్‌ఓ డాక్టర్ బి.భాను నాయక్‌ను ప్రభుత్వం నియమించడం జరిగింది.ఆ తరువాత మంగళవారం రెగ్యులర్ డిఎంఅండ్ హెచ్వోగా జాయిన్ అయిన డాక్టర్ జి.గీతా బాయికి వారు ఛార్జిని అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా అంతటా అట్టడుగు వర్గాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడమే లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా డిఎంహెచ్వో కార్యాలయ అధికారులు, మెడికల్ ఆఫీసర్లు, వైద్య సిబ్బంది ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్లాస్టిక్‌ను నిషేధించి గుడ్డ సంచులనే వాడాలి




**భీమవరం, మేజర్‌న్యూస్:** ప్లాస్టిక్‌ను నిషేధించి గుడ్డ సంచులనే వాడాలని టీడీపి పట్టణ అధ్యక్షుడు ఇందుకూరి సుబ్రహ్మణ్య రాజు అన్నారు. భీమవరం నరసయ్య అగ్రహారంలోని దాసాంజనేయ స్వామి దేవస్థానం వద్ద భీమవరం పురపాలక సంఘం,శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో 4,5వ వార్డు ప్రజలతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. సుబ్రహ్మణ్య రాజు మాట్లాడుతూ ప్లాస్టిక్ నిషేధం మనందరి బాధ్యత అని, అనారోగ్య సమస్యగా మారుతున్న ప్లాస్టిక్‌ను నిషేధించడం మనందరి బాధ్యతని అన్నారు. ప్లాస్టిక్ నిషేద కమిటీ సభ్యులు కంతేటి వెంకటరాజు, చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ భీమవరంలో ఇప్పటికే ప్లాస్టిక్ ను నిషేధించడం జరిగిందని, రానున్న రోజుల్లో పూర్తిగా ప్లాస్టిక్ ను నిషేదిస్తారని అన్నారు. కార్యక్రమంలో విన్నకోట వినాయక్, పులఖండం శివరామ కృష్ణ, గంధం రాధ, లలిత సహస్ర నామ బృందం సభ్యులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# వ్యవసాయ, ఉద్యాన శాఖలపై జడ్పీ చైర్ పర్సన్ సమీక్ష



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ అధ్యక్షతన మంగళవారం జిల్లా వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో పలు ముఖ్య అంశాలపై చర్చించబడింది.

సమీక్షలో ప్రధానంగా చర్చించిన అంశాలు: అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ పథకం అమలు,జిల్లాలో అర్హులైన రైతులకు రూ. 20 వేల ఆర్థిక సహాయం అందించేందుకు ప్రభుత్వంచర్యలు తీసుకుంటోందని,అర్హులైన ప్రతి రైతుకు లబ్ధి చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. రైతులకు యంత్రాల సబ్సిడీ,రైతులకు ట్రాక్టర్లు, హార్వెస్టర్లు, డ్రిప్ ఇరిగేషన్ పరికరాలను సబ్సిడీపై అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, ఈ పథకాన్ని మరింత సమర్ధంగా అమలు చేయడానికి రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను జెడ్పి చైర్ పర్సన్ ఆదేశించారు. రైతుల భద్రత కోసం ఉచిత పంట బీమా పథకాన్ని ఖరీఫ్ సీజన్ నుండి ప్రారంభించామని, రైతులు దీని ప్రయోజనాన్ని పూర్తిగా పొందేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతుల నమోదు ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. వ్యవసాయ పనులను ఉపాధి హామీ కింద చేపట్టడం,రైతులకు అదనపు ఆదాయం కల్పించేందుకు వ్యవసాయ పనులను నరేగా కింద తీసుకోవడం తక్కువ ఖర్చుతో వ్యవసాయాన్ని చేయడానికి తోడ్పడుతుందని తెలిపారు , జిల్లాలో ఈపథకాన్ని మరింత విస్తృతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.రైతులకు మట్టిశుద్ధి పరీక్షలు నిర్వహించి, సాయిల్ హెల్త్ కార్డ్స్ పంపిణీని వేగవంతం చేయాలని నిర్ణయం తీసుకున్నారు.ఎరువుల సరఫరా, సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించే చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ముఖ్యమైన పండ్ల తోటలు, పూ తోటల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ఉద్యానవన శాఖ ద్వారా సబ్సిడీలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. రైతులు తగిన ధర పొందేందుకు కోల్డ్ స్టోరేజ్, రైతు బజార్ వ్యవస్థలను మెరుగుపరిచే చర్యలు చేపట్టాలని సూచించారు.మధ్యవర్తుల మోసాలను నివారించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.జిల్లాలో ప్రతి పథకం అమలును క్షేత్రస్థాయిలో క్రమం తప్పకుండా పర్యవేక్షించాల్సింది గా అధికారులను ఆదేశించారు.

రైతుల నుండి నేరుగా ఫీడ్‌బ్యాక్ తీసుకోవడం, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం తెచ్చిన ప్రతి పథకం రైతులకు చేరాల్సిందేనని,. ప్రతి రైతు అభివృద్ధి చెందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని.అన్నిపథకాలు సమర్ధ వంతంగా అమలవుతున్నాయా లేదా అనేది ఖచ్చితంగా పర్యవేక్షించాలని, రైతుల సమస్యలు తక్షణమే పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, ఈ దిశగా అధికారులు పనిచేయాలని జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ అధికారులు, మండల వ్యవసాయ అధికారి, హార్టికల్చర్ అధికారులు ఇతర సంబంధిత అధికారులు హాజరయ్యారు.

# హ్యాండీ క్రాఫ్ట్స్ ఎక్స్ పోను సద్వినియోగం చేసుకోవాలి



**నరసాపురం, మేజర్‌న్యూస్ :**నరసాపురంలో ఈనెల 21 నుండి నిర్వహించే 'హ్యాండీక్రాఫ్ట్స్ ఎక్స్ పో'ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. న్యూఢిల్లీ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ ఫర్ హ్యాండీక్రాఫ్ట్స్ వారి ఆధ్వర్యంలో నరసాపురంలో నిర్వహించనున్న "హ్యాండీక్రాఫ్ట్స్ ఎక్స్ పో" ను ప్రజలు విరివిగా తిలకించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. మనం వివిధ సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించే వస్తు, వస్త్ర ప్రదర్శనలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈనెల 21 నుండి 25 వరకు ఉదయం 11 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు నరసాపురం రుస్తుంబాధ కొత్తకాలవ రోడ్డులోని ఇంటర్నేషనల్ లేస్ ట్రేడ్ సెంటర్ నందు "హ్యాండీక్రాఫ్ట్స్ ఎక్స్ పో" ను నిర్వహించడం జరుగుతుందన్నారు.

ఈ ఎక్స్‌పో నందు భారతదేశంలో ప్రసిద్ధిగాంచిన హ్యాండీక్రాఫ్ట్స్, ఫ్యాషన్ జ్యుయలరీ, గృహొపకరణ ములు, హెూమ్ ఫర్నిషింగ్, లేసు ఉత్పత్తులు, కలంకారీ శారీస్, ఫ్యాషన్ హ్యాండ్ బ్యాగ్స్, రెడీమేడ్ వస్త్రాలు, తదితర వస్తువుల ప్రదర్శన, అమ్మకం ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఆఖరి గింజవరకు కొనుగోలు చేస్తాం





**రైతులకు ఎమ్మెల్యే చింతమనేని భరోసా**

**దెందులూరు,మేజర్‌న్యూస్:** దెందులూరు గ్రామంలోని సహకార సొసైటీ ప్రాంగణంలో మార్క్ఫెడ్,నాఫెడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ కనీస మద్దతు అందిస్తూ ఏర్పాటు చేసిన మినుములు ,పెసల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రారంభించారు.బహిరంగ మార్కెట్‌లో క్వింటాలు పెసలుకి సుమారుగా కేవలం రూ.7100 మాత్రమే ధర లభిస్తూ రైతన్నలు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ చొరవతో మార్క్ఫెడ్ నాఫెడ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ పెసలు కొనుగోలు కేంద్రంలో క్వింటాలుకి మద్దతు ధర గా రూ.8681 ఇవ్వటంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.ఎమ్మెల్యేకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎప్పుడైనా సరే రైతుల పక్షపాతి గానే వ్యవహరిస్తుంది అని,ఏసమస్య వల్లైనా సరే రైతులకు ఎలాంటి అసౌకర్యం కలిగిన, తన దృష్టికి తీసుకువస్తే సత్వరం పరిష్కరించేలా చర్యలు చేపడతానని తెలిపారు. అదే విధంగా మినుముతో పాటు పెసలు కొనుగోలుకి ఎటువంటి అవాంతరం లేకుండా, రైతుల వద్ద నుంచి ఆఖరి గింజ వరకు కూడా కొనుగోలు చేస్తామని, బహిరంగ మార్కెట్లో పెసలుకి తక్కువ ధర లభిస్తుండడంతో రైతన్నలకు అండగా కూటమీ ప్రభుత్వం నిలవాలనే ఉద్దేశంతోనే పెసలకు కనీస మద్దతు ధరగా రూ.8682 ప్రకటించి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ (మిల్లి బాబు), తెలుగు యువత అధ్యక్షులు మోతుకూరీ నాని ,గ్రామ పార్టీ అధ్యక్షులు యిప్పిలి వేంకటేశ్వర రావు (వైవీఆర్ ), సర్పంచ్ తోట యేసమ్మ, క్లస్టర్ ఇంచార్జి గారపాటి కొండయ్య చౌదరి,తెలుగు రైతు గ్రామ అధ్యక్షులు కూచిపూడి రాంబాబు, కూటమి నాయకులు సత్యనారాయణ పురం బుజ్జి,తిలక్, పర్వతనేని రంగారావు, బొత్స కిషోర్, కొలుసు నాని,వ్యవ సాయశాఖ జాయింట్ జాయింట్ డైరెక్టర్ హబీబ్ పాషా, అసిస్టెంట్ డైరెక్టర్ – సుబ్బారావు, వ్యవసాయ అధికారి దామ. వేంకటేశ్వర రావు,మార్క్ ఫెడ్ డీఎం గుప్తా,ఎమ్మార్వో సుమతి సహా పలువురు కూటమి నాయకులు, ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## జడ్పీ స్టాండింగ్ కౌన్సిల్‌గా జేవి రమణారావు



**ఏలూరు, మేజర్‌న్యూస్ :** జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా పరిషత్ స్టాండింగ్ కౌన్సిల్‌గా జెవిరమణారావు నియమితుల య్యారు. ఈ సందర్భంగా నియామక పత్రాన్ని అందించిన ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మ శ్రీ ప్రసాద్.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఇంచార్జ్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి కె.భీమేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.


## ఏసు ప్రభువు ఆశీస్సులు అందరిపై ఉండాలి






**ఏలూరు,మేజర్‌న్యూస్ :** స్థానిక 14వ డివిజన్ పోణంగి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి నగరపాలక సంస్థ కో-ఆప్షన్ సభ్యులు ఎస్‌వి ఆర్ పెదబాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మంగళవారం ఉదయం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభువు ఆశీస్సులు అందరిపై ఉండాలన్నారు.ప్రభువాక్యాలు విని అందరూ మంచిగా జీవించాలన్నారు.తొలుత ఆలయ నిర్వహ కులు,పాస్టర్లు ఎస్ఎంఆర్ పెదబాబుకుఘన స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ దారపు అనూతేజ, సబ్బన్న శ్రీనివాసరావు జున్నూరు కనక నర సింహారావు,నున్న కిషోర్,ఈదుపల్లి పవన్ పాల్గొన్నారు.

## మొక్కుబడిగా రోడ్డు మార్జిన్ పనులు? పట్టించుకోని అధికారులు!





**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్:**రోడ్డుమార్జిన్‌పనులు మొక్కుబడి గా చేసి చేతులు దులుపుకున్నారు. అక్కడక్కడ గ్రావెల్ పోసి చదును చేయకుండా మొఖం చాటేశారు.వివరాల్లోకి వెళితే బుట్టాయిగూడెం నుండి జంగారెడ్డిగూడెం వెళ్లే రహదారికి సుమారు మూడు కిలోమీటర్లుకు ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు నుండి రూ. 70 లక్షలతో రోడ్డు మరమ్మత్తు పనులు ఇటీవలే చేపట్టారు. మరమ్మత్తు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిం చడం లేదని ప్రజలు,ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేసినా చెవిటి వాడి చెవిలో శంఖం ఊదినట్లుగా అధికారులు వ్యవహరించారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇది ఇలా ఉండగా రోడ్డు పక్కన వేయవలసిన మార్చిన్ అక్కడక్కడ మొక్కుబడిగా వేశారు. వేసిన చోట రోడ్డు రోలర్ తో తొక్కించకుండా చెల్లా చెదురుగావేసి వెళ్లిపోయారు.ఎదురుగా వచ్చే వాహనాలను తప్పించాలంటే మార్జిన్ లేక వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.సంబంధిత అధికారులు కాంట్రాక్టర్‌కి లబ్ధి చేకూర్చాలని చూస్తున్నారే తప్ప రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతగా చేశారా? పనులు పూర్తిస్థాయిలో అయ్యాయా?లేదా? అని కూడా చూడకుండా వ్యవహరిస్తున్నారని మండిపడుతున్నారు. మరమ్మత్తు పనులు చేసి నెలలు గడుస్తున్నా కన్నెత్తి చూసిన పాపానికి లేదనిప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు నిద్రమత్తుని వీడి రోడ్డు మార్జిన్‌పనులు పూర్తిస్థాయిలో చేపట్టాలని ఏజెన్సీ ప్రాంత ప్రజలు ప్రయాణికులు కోరుకుంటున్నారు.

# ప్రేమ పెళ్లి చేసుకున్న సంయుక్త ఆచూకీ చేధించిన పోలీసులు



( ఫైల్ ఫోటో)

**ఏలూరు క్రైమ్,మేజర్‌న్యూస్ :** ఈనెల ఒకటో తేదిన సంయుక్త, మణికంఠ అనే ప్రేమ జంట కులాంతర, ప్రేమ వివాహం చేసుకున్నారన్న నేపథ్యంలో ఏలూరు కు చెందిన మణికంఠ నివాసం పై పల్నాడు జిల్లాకు చెందిన సంయుక్త కుటుంబ సభ్యులు దాడి చేసి యువతిని బలవంతంగా తీసుకువెళ్లారు. ఈ దాడిలో మణికంఠ కు తీవ్ర గాయాలు కాగా ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందాడు. అనంతరం మణికంఠ తన భార్యను తనకు అప్పగించాలని ఏలూరు మూడవ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు.

పోలీసులు కేసు నమోదు చేసి క్రైమ్ నెంబర్ 52/2025గా ఎఫ్ఐఆర్ నమోదు చేసుకుని ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలోని పల్నాడు జిల్లాలో సంయుక్తకోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో సంయుక్తను ఆమె కుటుంబ సభ్యులు పోలీసులకు దొరకకుండా పలు ప్రాంతాలలో దాచి ఉంచినట్టు సమాచారం.అయితే ఎట్టకేలకు యువతి ఆచూకీ కనుక్కొని ఆమె భర్త మణికంఠకు,వారి కుటుంబ సభ్యులకు మంగళవారం అప్పగించారు. మణికంఠ పై దాడి చేసి సంయుక్తను తీసుకెళ్లిన వెంటనే పోలీసులు స్పందించి విచారణ చేపట్టారని, ప్రేమ వివాహం చేసుకున్న తమకు చట్ట ప్రకారం నైతిక మద్దతు ఇచ్చిన ఏలూరు జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్, త్రీటౌన్ పోలీసులకు ధన్యవాదాలు తెలుపుతున్నామని ప్రేమ జంట పేర్కొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ దేశం నేత నాయుడుకు వినతి పత్రం



**నర్సాపురం,మేజర్‌న్యూస్ :**మండలంలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి, కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడుకు పట్టణంలోని ఆయన స్వగృహంలో యర్రంశెట్టిపాలెం మాజీ సర్పంచ్ కూనపరెడ్డి వీర వేంకట విజయ రంగారావు వినతి పత్రం అందజేశారు. మంగళవారం మంగళవారం జరిగిన ఈ కార్యక్రమం సందర్భంగా యర్రంశెట్టి పాలెం పంచాయతీ పితాని మెరక నుంచి మెడిది వారి మెరక వరకు 2019 సంవత్సరంలో రూ 2.42 కోట్లతో రోడ్డుకు శంకుస్థాపన చేశారే తప్ప ఇప్పటి వరకు రోడ్డు నిర్మాణ పనులు జరగలేదని, వెంటనే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టేందుకు కృషి చేయాలని కోరారు. ఆక్వా రైతులు పండించే పంటను తీసుకువెళ్లేందుకు రుస్తుంబాద గ్రామం మైలబత్తుల శ్రీనివాస్ ఇంటివద్ద నుంచి సెవెంత్ డే స్కూల్ వరకు పుంతగట్టు దారి అధ్వానంగా ఉందని, వెంటనే కొత్త రోడ్డు నిర్మాణ పనులు జరిపి రైతులకు అండగా నిలవాలని అన్నారు. నర్సాపురం మున్సిపాలిటీ డ్రైనేజీ మురుగునీరు, వ్యర్థాలను రుస్తుంబాద మురుగు కాలువలోకి మళ్ళించడం వల్ల, సారవ, దాళ్వా పంటలు ముంపునకు గురై గత ఆరేళ్లుగా ఉద్పడం లేదన్నారు. అదేవిదంగా ఈ మురుగు కాలువ ఆక్రమణలకు గురవడం వల్ల, నీటి పారుదల జరగడం లేదని రంగారావు ఆవేదన వ్యక్తం చేశారు. మురుగు కాలువ ఆక్రమణలు తొలగించి, నర్సాపురం మున్సిపాలిటీ ప్రజల మురుగు నీరు, వ్యర్థాలు మురుగు కాలువలో కలవకుండా చర్యలు తీసుకునేలా కృషి చేయాలని రామ్మోహన్ నాయుడును రంగారావు కోరారు.

# తక్కువ ఖర్చుతో నాణ్యమైన అధిక దిగుబడులు సాధించాలి





**భీమడోలు, మేజర్‌న్యూస్:** మారుతున్న కాలానికి అనువుగా రైతులు తక్కువ ఖర్చుతో, నాణ్యమైన ఎక్కువ దిగుబడులు ఇచ్చే వరి రకాలను సాగు చేయాలని, ఈ విషయమై వ్యవసాయ అధికారులు సలహాలు, సూచనలు పాటించాలని, మార్టేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం నిర్వాహకులు, మరియు సహ సంచాలకులు డాక్టర్ టి.శ్రీనివాస్ కోరారు. మార్టేరు వరి పరిశోధనా స్థానం నూతన వరి వంగడాల తయారీ, వాటి సాగు ద్వారా వచ్చే ఫలితాలను గుర్తించేందుకు చిరు సంచుల రూపంలో విత్తనాలను సరఫరా చేస్తుంటారు. వరుసగా మూడు సంవత్సరాల పాటు వాటి ఫలితాలను అధ్యయనం చేసిన తరువాత ఫలితాల ఆధారంగా మార్కెట్ కు విడుదల చేస్తుంటారు. దీనికోసం వివిధ ప్రాంతాలలో ఔత్సాహికులైన రైతులను ప్రోత్సహించి వారి ద్వారా సాగుకు చిరుధాన్యాల ప్రదర్శన క్షేత్రాలను ఏర్పాటు చేస్తారు. వీటిపై మార్టేరు వరి పరిశోధన కేంద్రంతో పాటు, ఏలూరు ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు సదరు రకాల విత్తనాల ఎదుగుదలను పరిశీలిస్తారు. రైతుకు సలహాలు సూచనలు అందజేస్తారు. ఇదే క్రమంలో మార్టేరు శాస్త్రవేత్తలు ఇంతవరకు రైతులకు వివిధ రూపాలలో సహకరించిన ఆర్.ఎన్.ఆర్.15048 వరి రకం కు ప్రత్యాయమంగా ఎం టి యు 1436 విత్తనాన్ని తయారు చేశారు. పరిశోధన నిమిత్తం వీటిని చిరు సంచుల రూపంలో సాగు చేసే ప్రయత్నంలో భాగంగా మొదటి సంవత్సరం సాగుకు పూళ్ళ గ్రామంలోని వ్యవసాయ క్షేత్రాన్ని ఎంపిక చేశారు. సాగు కొనసాగుతుంది. ఫలితాలను పరిశీలించేందుకు మార్టేరు పరిశోధనా స్థానం సహసంచాలకులు బుధవారం వ్యవసాయ క్షేత్రాన్ని , ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎం టి యు1436 వరి రకం వంటకాలం 125 రోజులుగా ఉంటుందన్నారు. గాలులకు చేను పడిపోవడం గానీ, గింజలు రాలటం గాని ఉండమన్నారు.

రైతులకు బెడదగా మారిన అగ్గి తెగులు, ఆకు ఎండు తెగుళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవటంతో పాటు పైరుపై సుడిదోమ దాడులను తట్టుకుంటాయని తెలిపారు. పైరు 120 సెం.మీ ఎత్తుకు పెరుగుతుందని, 33 పిలకల వరకు వేస్తుందన్నారు. కంకి 27.5 సెంటీమీటర్లు పొడవు ఉండి, 273 గింజలను దిగుబడిని ఇస్తుందన్నారు. సరాసరిన. ఎకరాకు 55 నుంచి 60 బస్తాలు దిగుబడి వస్తుందని, దాళ్వాలో సాగు ఇది మంచి విత్తనమని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఏలూరు ఏరువాక కేంద్రం సమన్వయకర్త డాక్టర్ ఫణి కుమార్ పురుగుల పద్ధతి గురించి వివరించారు. ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త సిహెచ్ శ్రీనివాస్ సాగులో వేస్ట్ కంపోజిషన్. విధానాలను వివరించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు నాగేంద్రబాబు, అప్పారావు, వ్యవసాయ శాఖ భీమడోలు సహాయ సంచాలకులు రాజకుమారి, వ్యవసాయ అధికారి ఉషారాణి పాల్గొన్నారు.

## రైతులకు అన్ని విధాలుగా అండగా కూటమి ప్రభుత్వం

**ఎమ్మెల్యే బడేటి చంటి**





**ఏలూరు, మేజర్ న్యూస్ :**కూటమి ప్రభుత్వం రైతులకు అన్నివిధాలా అండగా ఉంటుందని ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ప్రజా సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషిచేస్తున్నారు. ఈ నేపథ్యంలో తమ సమస్యల పరిష్కారం కోసం నియోజకవర్గానికి చెందిన ప్రజలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి క్యూ కడుతున్నారు. ఇందులో భాగంగా మంగళవారం ఏలూరు నియోజకవర్గానికి చెందిన ప్రజలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వచ్చి, ఎమ్మెల్యే బడేటి చంటికి తమ సమస్యలకు సంబందించిన వినతులు అందజేశారు. వాటన్నింటినీ స్వయంగా పరిశీలించిన ఆయన సమస్యల పరిష్కారానికి అప్పటికప్పుడే సంబంధిత అధికారులతో మాట్లాడి, చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే రోడ్డు నిర్మాణాల విషయంలో పొలాలు కోల్పోయిన కొమడవోలు గ్రామానికి చెందిన కొంతమంది రైతులు తమకు రావాల్సిన పరిహారం విషయంపై ఎమ్మెల్యేను కలవగా పరిహారం అందేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అందరికీ అండగా ఉంటుందని అన్నివర్గాల వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బెల్లపుకొండ కిషోర్, త్రిపర్ణ రాజేష్, మాజీ కౌన్సిలర్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.


## రాజ్యసభ సభ్యులు సుబ్బారెడ్డిని పరామర్శించిన వైసిపి ఎంబీసీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు పెండ్ర వీరన్న



**బాపట్ల,నరసాపురం, మేజర్ న్యూస్:**మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి చిన్నాన్న రాజ్యసభ సభ్యులు, మాజీ టీటీడీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి ని వైసిపి ఎంబీసీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు పెండ్ర వీరన్న పరామర్శిం చారు. సుబ్బారెడ్డి మాతృమూర్తి యర్రం పిచ్చమ్మ (85) సోమవారం మరణించారు. విషయం తెలుసుకున్న, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంబీసీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు, ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, సంచార జాతుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పెండ్ర వీరన్న మంగళవారం బాపట్ల జిల్లా మేదర్ల మెట్ట గ్రామంలో ఆయన స్వగ్రహానికి వెళ్లి వైవి సుబ్బారెడ్డి మాతృమూర్తికి నివాళు లర్పించారు. అనంతరం పెద్ద కుమారుడైన వైవి సుబ్బారెడ్డి ని పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు.

## పార్టీని మరింత బలోపేతం చేయాలి

**టిడిపి నేత రామరాజు**



**నరసాపురం,మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కార్యకర్తలు అందరూ కృషి చేయాలని నియోజకవర్గ ఇన్చార్జి పొత్తూరి రామరాజు అన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో మండల స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ సభ్యత్వం, క్రియాశీలక సభ్యత్వం, గృహ సారధి తదితర కార్డులను గ్రామ నాయకులకు అందజేశారు. నియోజకవర్గంలో తూర్పున ఉన్న గొంది గ్రామానికి సంబంధించి ఈ కార్డులను అందించారు. ఈ సందర్భంగా జిల్లా రైతు సంఘం నాయకులు య ర్రంశెట్టి నాగేశ్వరరావు ఆ గ్రామంలో సభ్యత్వ వివరాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల శాఖ అధ్యక్షులు వాతాడి ఉమామహేశ్వరరావు, అందేరామ కృష్ణ, చక్రం శ్రీమన్నారాయణ, కొల్లు పెద్దిరాజు, పెండ్ర శ్రీనివాస్, సంధ్య నరసింహారావు, తదితరులు పాల్గొని మాట్లాడారు.